బాలాజీనగర్ గౌడ హాస్టలు ప్రాంతంలో రోడ్ల ప్రక్కన సరైన కాల్వలులేవు. వర్షం వస్తే రోడ్లూ ఇండ్లూ ఏకమౌతున్నాయి. కాలుపెడితే జారిపడటమే. రోడ్ల పనికంటే ముందు కాల్వలు కట్టించండి.

నెల్లూరు - కె. ఎస్. రావు

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఏపిపి లలో మొదటివాడుగా వస్తాడు.ఏమైనా ఈ సమస్య ఇంత రాద్ధాంతానికి వచ్చివుండకూడదు. జిల్లాజడ్జిగారు జోక్యం కల్గించుకొని ఈ పరిస్థితిని తొలగించడం అవసరం.

కావలి ఆర్. డి. ఒ.

పాపం పండింది!

కావలి ఆర్. డి. ఓ. శ్రీ బోయన వెంకటేశ్వర్లు పాపం పండింది; ఆయన్ను ఉద్యోగ్యంనుంచి సస్పెండ్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. హైకోర్టు నుంచి స్టే తెచ్చుకునేలోపలే నెల్లూరు డి. ఆర్. ఒ. శ్రీ సత్యనారాయణరావు ఛార్జి తీసుకున్నారు. మాజీ కలెక్టర్ డాక్టర్ ప్రశాంతమహాపాత్ర వెంకటేశ్వరరావు అవినీతి కార్యకలాపాలపై అమర్య ఒక సుదీర్ఘనివేదిక తయారుచేసి పంపారు. దానిఫలితమే ఈ సస్పెన్షన్!

వెంకటేశ్వరరావు కావలికి వచ్చిన నాటి నుంచి వివాదాస్పదుడుగానే వున్నాడు. నిర్వహణలో అవినీతిసంగతి అటుంచండి. ఆఫీసునే ఒక విలాసమందిరంగా మార్చివేసి రాత్రిపగలు చేడాసేకుండా తన వ్యసనాలకు వాడుకొన్నాడన్న అపఖ్యాతి కూడావుంది. మర్యాదగల్గిన సంసారస్త్రీలు, ఉద్యోగినులు ఆయన కంట్లో పడడానికి భయపడేవారట. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయనకున్న పలుకుబడి ఆయన తప్పులన్నిటినీ ఒప్పులుగా మారుస్తుండింది; ప్రశాంతమహాపాత్ర చూటుగా తగులుకోవడంతో పాపం పండిపోయింది.

జిల్లాలో ఇటువంటి అధికారులు ఇంకా చాలామందే వున్నారు. వారినికూడా కొత్త కలెక్టరు సాగనంపగల్గితే ప్రజలు సంతోషిస్తారు.

వర్ధమాన సమాజం

కొత్త కార్యవర్గ ఎన్నిక, సర్వసభ్య సమావేశం 19 తేదీ జరుగుతుందని గత వారం పొరపాటునపడింది. 18 తేది జరుగుతుందని సభ్యులు గమనింప గోరుతాము.

మరణం

గంగపట్నంవాసి, నిత్య ఖద్దరుధారి శ్రీ దేవూరు కృష్ణారెడ్డి (66) ఒకటిపోతే ఒకటిగా అనారోగ్యంతోవుండి 27 తేది కన్నుమూశారు. ఆయనకు తొంభైఏళ్ళ వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ కృష్ణారెడ్డి సౌజన్యవంతుడు, సంస్కారశీలి, మర్యాదకు మారుపేరు. కృష్ణారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరుకు 28 టి. ఎం. సి. వరకు నీరు చేరాయి; కాని షట్టర్లు దిగించటం వగైరాపనులు పూర్తికానందున ప్రస్తుతానికి 16 టి. ఎం. సి. వరకే నిల్వ చేయడానికి వీలుంటుందట.

ఏటికికూడా బాగ నీళ్ళు వచ్చాయి. ఈ రోజు (2 తేది) సంగం అనకట్టమీద 2.8 అడుగులు, నెల్లూరు అనకట్టమీద 8.3 అడుగులు పారుతున్నాయి.


కనిగిరి రిజర్వాయరు	19.0 అ.
నెల్లూరు చెరువు	14.4 అ.

సర్వేపల్లి రిజర్వాయరు ఏపేటలో వుంది.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	2200.00
ఐ. ఆర్. 20		1900.00
2608 (సున్నాలు)		1800.00

● ఉత్తరక్రియలు ●



మా తండ్రి

చుండి శ్రీరాములు

గారు 27-8-88 తేదీనాడు స్వర్గస్తులైనారు.

వారి దశాహస్సు 5-9-88 తేది సోమవారం నెల్లూరు రాము మూర్తినగర్‌లోని మా స్వగృహమున జరుగును. కాన తెలియచేయడమైనది.

నెల్లూరు
29-8-88

చుండి వెంకటసీతారామరావు,
చుండి వెంకటబలరామకృష్ణారావు,
చుండి వెంకటసుబ్రహ్మణ్యం.

శివారెడ్డి పద్యాలు

వినాశకాలే విపరీతబుద్ధి

ఎన్.టి.రామారావు మిగతావాళ్లతో మ
కొలువులోని వెధ్దిని చూసి
త్రిప్పి పొమ్మన్న కావ్యతంత్రమ్ము రాజీవ
గాంధీపైన, ఏమిగాదు చింత!

అకిగెళ్ళిళ్ళ అందుకు అక్కరింది
ఎచ్చిరామరాష్ట్ర ఎక్కువైంది
ఎకసక్కెమ్ము, సినీకవైన మాలైన
మంచివేర, రాజ్యగాంధీ చూడు!

పొంగెత్తిన కడకు పొంగిపాలు అంటాడు
యింతకంతకై గంజిపోయిన
ఎవడు ఎవరిపక్షో తెలుసుకున్నదేమి
లేదు, ఇల్రోజెక్కడ పోటు పాతవు!

తప్పు పేరుతోంచి తప్పించి టి. జి. పి.
కాదు నీటనంది రక్షకులకు
అంతే కత్తిసుత్తి, రంగుటాలవేరంటి
పేరుతోన్న తెల్ల ఎల్లయ్యా!

మృత్యువు-వర్షము

ఎప్పుడు మృత్యువు వసని, ఎప్పుడో వర్షమ్ము?
"రవిచిహ్నంగనల్ల దాస్యం ప్రతిభ
కవికి తెలియకుండక శాస్త్ర వివరించి"
ఏమి కవిగారు పిలిచారు!

వాన చెప్పిరాదు వచ్చేది పొయ్యేది
ఏమైంది రావుఎవ్వరైంది,
రావు వాన ప్రొద్దు సరిపుద్దులీరెండు
అంతుబట్టిగాదు అతిరహస్యం!

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

తరంగా దిగువ ఇస్తున్నాము.

"జిల్లాలోని అన్ని కళాశాలల్లో ఎన్నికలు జరిగిపోయాయి. ఐదు కాలేజీ యూనియన్లకు ఎ. బి. వి. పి., నాలుగు యూనియన్లకు ఎస్. ఎఫ్. ఐ., టి. ఎన్. ఎస్., ఆర్. ఎస్. యు. పి. డి. ఎస్. యు. లు చెరొక యూనియన్ను; స్వతంత్రులు రెండు యూనియన్లను హస్తగతం చేసుకుంటే ఎన్.ఎస్.యు.ఐ. ఒక్క కాలేజీలోకూడా గెలువలేకపోయింది.

"ఎన్. ఎస్. యు. ఐ. రాష్ట్రప్రధాన కార్యదర్శిత్వాన్ని అనుభవిస్తున్న వంటి విద్యార్థి యువకుడున్న జిల్లా నెల్లూరు. అంత పెద్దనాయకుడున్న జిల్లాలో అపార్టీకి ఒక్క యూనియన్ కూడా దక్కలేదంటే సిగ్గుతో తలవంచుకోవలసిన విషయంకాదంటారా? కాలేజీ యూనియన్ ఎన్నికల పేరుతో దండిన ఇరవైవేల రూపాయలు ఏమైనట్లు? విద్యార్థిసంఘాలకు వుండవలసింది ఎక్కడ ఏపదవికి ఎన్నికలు జరుగుతుంటే దానికి ఎగబడడమే కార్యక్రమంగా కలిగిన విజయకుమార్‌రెడ్డి వంటివాడుకాదు; విద్యార్థిగావుండి, విద్యార్థులమధ్య తిరుగుతూ, విద్యార్థులలో జాతీయభావాలను కల్గించే చిత్తశుద్ధికలిగిన నిజమైన విద్యార్థి ఎన్. ఎస్. యు. ఐ. కి నాయకుడు కావాలి. అప్పుడే ఆ సంఘం బలపడుతుంది."

ఇదీ ఆ లేఖ. ఈ లేఖ వ్రాసిన విద్యార్థి కాంగ్రెస్ అభిమానిగా వుండాలని, ఒక్క కాలేజీ యూనియన్లోకూడా ఎన్. ఎస్. యు. ఐ. విజయం పొందలేకపోవడం అవమానంగా భావించి ఈ లేఖ వ్రాసివుంటాడని నా ఊహ. విజయకుమార్‌రెడ్డి విద్యార్థికాకపోవచ్చును. విద్యార్థి జీవితానికి స్వస్తిచెప్పికూడా చాలాకాలమైనదనేదినిజమే కావచ్చు; విద్యార్థులలో పనిచేయనిమాట నిజమేకావచ్చు; పదవులకోసం పరుగులు తీసేదికూడా నిజమేకావచ్చు; కాని అతన్నింతలైపోక్క యువకుడనడం భావ్యంగాలేదు; వివాహమయినవ్యక్తి అనివుంటే సరిగా వుండేది. ఆ లేఖ వ్రాసిన విద్యార్థికి విజయకుమార్‌రెడ్డిపైన వ్యక్తిగత ద్వేషమేమైనా వున్నదేమో నాకు తెలియదు.

విజయకుమార్‌రెడ్డి శాసనసభ స్థానానికి పోటీచేసి ఓడిపోయాడు; మండల ఎన్నికలొస్తే కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి విశ్వప్రయత్నం చేశాడు. రేపు ఇంకదేనికైనా ఎన్నికవస్తే దానికీ అప్లైచేస్తాడు. పదవులు పంపకంచేసే పిసిసి అధ్యక్షుడి వంటి పెద్ద నాయకులెవరైనా వచ్చినప్పుడు, ఇతరులెవ్వరూ వారిని సమీపించడానికి వీలులేకుండా, ఒక వలయంగా చుట్టుముట్టి ఆకాశం చిల్లులుపడేటట్లు గావుకేకలతో నినాదాలిప్పిస్తాడు; ఆ సమయంలో తప్ప తక్కినప్పుడు ఎన్. ఎస్. యు. ఐ. వూసే వుండదు. ఇటువంటి పెద్ద రాజకీయాలలో మునిగితేలే వ్యక్తికి విద్యార్థి సంఘం నాయకత్వం ఏమిటి? అటువంటి వ్యక్తి నాయకుడుగావుంటే కాలేజీ యూనియన్లలో కాంగ్రెస్ విద్యార్థులెట్లా ఎన్నికవుతారు? విద్యార్థులలో బలంలేని ఏ రాజకీయ పార్టీకైనా వూపిరి ఎట్లా వుంటుంది? కాంగ్రెస్‌కు విద్యార్థులలో, యువకులలో పట్టు దొరకాలంటే ఆయా సంస్థలకు వారి నాయకత్వమే కావాలి; బయటవారి నాయకత్వంతో కాంగ్రెస్ జండా క్రిందకు పునఃకురక్తం గల విద్యార్థులు, యువకులు సంఘటితం కావడం దుస్సాధ్యం!

NJR

గ్రంథసమీక్ష

(4వ పేజీ తరువాయి)

గలు వుండే పైన వివరించిన క్రిమి సంహారక మందులు పిచికారీచేయాలి, లేకుంటే కార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాకు పది కిలోల వంతున వాడాలి. ★

"టాంక్‌బండ్ అంటే మహాత్ముల విగ్రహాల కల్పతరువు."

కానీ, "మనిషి మనుగడ భంగాపై ఈస్ట్‌మన్‌కలర్ ఖామదేవత ఆపడంలేదు, దాని దడవు" అని ఒక్క చతురోక్తి విసిరాడు.

'మీ మనుమల్లారా!
పువ్వుల్లేని తోటలను, ప్రేమల్లేని
హృదయాలను,
కంటకావృతమైన బతుకులను
కమనీయక్షేత్రంలో మొలిపించకండి
విశ్వ పవిత్రైకవ్య కాలప్రతినిధులుగా
మారండి.
డిస్నీల్యాండ్‌లను నిర్మించే మీరు,
పరిశ్రమశాలాంగణ దరిదాపుల్లో
దర్శింపనీయకండి' అని

మానవజ్ఞాన సంఘటనకు ఉత్తేజకరమైన కవి అక్షరసూర్యుడై మంచి సందేశాన్ని అందించారు.

ఈ విధంగా ఇందలి శీర్షికలలో కొన్ని పంక్తులు కవియొక్క లోకజ్ఞతను సామాజిక దృక్పథమును వ్యక్తంచేస్తున్నాయి. కవియే అక్షరసూర్యుడై లోకాన్నిదర్శింపచేసిన చైతన్యవంతం చేసిన అంశాలను, వచనకవితారీతిలో కొన్ని విప్లవంగా, కొన్ని వినోదంగా, కొన్ని విజ్ఞానంగా రచించారు. పఠన కవితాప్రియులకు సరిక్రొత్త ప్రయోగం ఈ గ్రంథం. ★

తమిళనాడు

(2వ పేజీ తరువాయి)

డి. ఎం. కె. అధ్యక్షుడు కరుణానిధి సభలకు కూడా జనం విరగబడి వస్తున్నారు. ఆయన ఈ రెండునెలలలో 200 సభలలో మాట్లాడారు. దాదాపు రెండుకోట్ల రూపాయల ఎన్నికల నిధికూడా వసూలుచేశారు. కరుణానిధి చెప్తున్నది. చాముచేసిన తప్పులకు ఇంతకాలం శిక్ష అనుభవించామని, ఇకనైనా క్షమించి పరిపాలనకు అవకాశమివ్వమని బ్రతిమలాడుతున్నారు.

నిజానికి కాంగ్రెస్‌దికూడా అదేపరిస్థితి. అయితే అధ్యక్ష పరిపాలన అదృష్టవశాత్తు ఆ పార్టీకి పెద్ద అనుకూలంగా పరిణమించింది. పరిపాలకుడు సమర్థుడైతే పరిపాలన ఎంత సజావుగా సాగుతుందో చేసిచూపిస్తున్నారు శ్రీ పి. సి. అలెగ్జాండర్. అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరుగులమీద అమలుజరిపిస్తున్నారు. ఎం జి ఆర్ అనారోగ్యాన్ని అసరాగాతీసుకుని సోమరులై పోయిన ప్రభుత్వోద్యోగులపై బెత్తం ఝళిపిస్తున్నారు. ఎమ్జీఆర్ పేరు చెప్పి కొని పైరవీలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని తమగుప్పెట్లో పెట్టుకొని ఆడించిన రాజకీయ వాదులను తరిమికొట్టారు.

ఈ మార్పుం ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు సహజంగానే కాంగ్రెస్‌పట్ల ఆకర్షితులౌతున్నారు. దీనికితోడు తమిళ కాంగ్రెస్ నాయకులు శ్రీ మూపనార్, శ్రీ చిదంబరం ఇద్దరూ నిష్కళంకులు, నిజాయితీపరులు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇమేజ్ పెరగడానికి వీరూ కారకులే!

మొత్తంమీద తమిళనాడులో ఇన్నేళ్ళ తర్వాత కాంగ్రెస్‌పార్టీ ప్రాభవం పునరుజ్జీవనానికి అవకాశం దొరికింది. దీనిని వినియోగించుకొని, ప్రజల మెప్పు పొందడం నాయకుల ప్రతిభ, సామర్థ్యం, రాజనీతిజ్ఞతలపై ఆధారపడి వుంటుంది. ★

తుంగ్రో వైరస్

(4వ పేజీ తరువాయి)

పచ్చరంగును డి నారింజరంగులోకి మారతాయి. తెగులుసోకిన మొక్కలు ఆకుల కొనలనుండి పసుపురంగుగామారి దిగువకు వ్యాపిస్తాయి. తెగులు ముదిరేకొద్దీ ఆకుల మీద తుప్పుమచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన నారు నాటితే మొక్కలు పలచబడి తక్కువపిలకలువేయడమేకాకుండా, వెన్ను కూడా చిన్నదిగావుండి తాలుగింజలు ఏర్పడే ప్రమాదముంటుంది. ఈ తెగులు పచ్చదీపపు పురుగులద్వారా మాత్రమే తప్ప, విత్తనముద్వారాగాని, మరి ఏ ఇతర కారణాలద్వారాగాని వ్యాపించేందదు. కాబట్టి దీపపు పురుగులను అరికట్టుటకు అవసరమైన సస్యరక్షణ చర్యలను తీసుకోవడమొక్కటే మార్గం.

జాగ్రత్తచర్యలు

నారుమడిలో: విత్తిన పదిరోజులకు ఎకరానికి 16 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను వాడాలి. గుళికలను మడిలో ఒక అంగుళం నీరువుంచి వేయాలి. రెండు రోజులవరకు ఆ నీటిని తీయడంగాని, కొత్త నీరు పెట్టడంగాని చేయకూడదు అది కాకుంటే మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. లేక క్లోరోపైరిఫాస్ 2.5 మి. లీ. లేక ఫాస్ఫామిడాన్ 2.0 మి. లీ. మందును ఒకలీటరు నీటిలో కలిపి పిచికారీ చేయవచ్చు.

పైరుమీద: నాటిన పైరులో వైరస్ తెగులు సోకిన మొక్కలు కన్పిస్తే, దుబ్బుకు ఒకటి రెండు పచ్చ దీపపు పురు

రూ.200/-లకు వస్త్రములు కొనండి!
రూ.30,000/-ల బహుమతులు పొందండి!

ప్రథమ బహుమతి : హీరోహోండా మోటార్‌సైకిల్
ద్వితీయ బహుమతి : కెల్వినేటర్ ఫ్రిజ్
తృతీయ బహుమతి : 20వాల్‌క్లాక్స్ (20మెంబర్లకు)
తే.30-11-88ది డ్రాలో విజేతలవవచ్చు!

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు. ఫోన్:5420

మ్యారేజ్ సీజన్ సందర్భముగా లేటెస్ట్ డిజైన్లలో సూటింగులు, షర్టింగులు, సఫారీస్ వచ్చివున్నవి!

గొప్ప తగ్గింపు ధరలతో

BPL-TV-VCR
ఎల్లప్పుడు అత్యుత్తమం!



రిమోట్ తో
సునంబర్ కలర్ టి.వి.
రూ.10,598-10

VHR-1110
HQ VHS ఇ.సి.ఆర్. రూ.13,996-70

- 8801 LAR MONITOR CTV WITH FULL REMOTE Rs.11,751-80
- 8061 LT CONVENTIONAL CTV WITHOUT REMOTE Rs.9,738-20

SAINATHAN & Co. NELLORE Phone: 5078

గోతాలు వేలం

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా బుచ్చిరెడ్డిపాలెం కో.ఆపరేటివ్ రూరల్ బ్యాంక్‌లో వున్న ఖాళీ గోతాములను 5-9-88 తేది ఉదయం 10 గంటలకు బ్యాంకు ఆవరణమునందు వేలము వేయుదురు. కావున పాట పాడదలచినవారు రు. 200/- లు ధరావత్తు చెల్లించి బ్యాంకు షరతులకు లోబడి వేలంపాడుకొనవచ్చును.

సెక్రెటరి,
బుచ్చిరెడ్డిపాలెం కో.ఆపరేటివ్ రూరల్‌బ్యాంకు.

N B K R Science & Arts College
VIDYANAGAR - NELLORE Dt.

1. Wanted a part time lecturer in Mathematics
   Qualifications : M Sc 1 st class or 2 nd class with notless than 55% marks.
   Candidates are requested to appear before principal for interview on 10-9-1988 at 10 A M with their application and original Certificates
   Salary : Rs 20/- per hour.
2. Wanted a matron for College Women's Hostel.
   Qualifications : SSLC Pass with 40 years of age preperable. Retired teachers and nurses may also apply.
   Free Boarding & Lodging.

Salary will be decided at the time of interview.
Applications must reach on or before 8 9-88.

N. PADMANABHA REDDY,
Correspondent.



''పెళ్లి సంబరాలు''లో దేవి

ఉన్నత విలువ లేకాని వ్యక్తుల ఉన్నతి మాకు ప్రధానం కాదు

మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సమితి 'కళాసాగర్'కు ఎంతో ప్రత్యేకత వుంది. ప్రతిఫలాపేక్ష రహితంగా తెలుగు సాంస్కృతిక వికాసానికి యథాశక్తి సేవ చేస్తూందనే మంచిపేరుంది. అందుకే అది నుంచి చలనచిత్ర నిర్మాతలెందరో ఎంతగానో సహకరిస్తున్నారు. అయితే, ఇటీవల అవార్డులుస్వీకరించడానికి కొందరుకళాకారులు హాజరుకాలేదు సరికదా - తాములాను పొందడానికి నిరాకరిస్తున్నట్లు ఏ ఇద్దరో తప్ప ఇతరులు ఏమాత్రం తెలియజేయకపోవడం ఎంతైనా బాధాకరమైన విషయం పైపెచ్చు ''అర్ధాంగంబువులు'' చిత్రంలో తనకు ఉత్తమ నాయికగానూ, ఉత్తమ కేరక్టర్ ఆర్టిస్టుగా బహుమతి ప్రకటించినందుకు జయసుధ తన అయిష్టాన్ని పత్రికాముఖంగా తెలియజేసింది ఇది అర్థరహితం హాస్యాస్పదం. అంటూ విమర్శించింది. ఇది న్యాయమా? సమంజసమా? అని ప్రశ్నించింది కూడా.

జయసుధకు కళాసాగర్ ప్రత్యుత్తరం

అందుకే ''కళాసాగర్ విజ్ఞతని ప్రశ్నించే స్థాయికి జయసుధ ఇంకా ఎదగలేదు'' అని దుయ్యబట్టారు కళాసాగర్ అధ్యక్షులు ఎం. ఎస్. రెడ్డి. ''తెలుగు చలనచిత్ర సీమలో ఉన్నత విలువలను పెంపొందించాలనే ప్రధానలక్ష్యంతో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంటేగాని ఈ ఆశయంలో వ్యక్తులు ముఖ్యంకాదు.'' అన్నారు.నిజమే. ఏ ఒత్తిడులకూ లొంగని 'కళాసాగర్' అందుకే తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తోంది. ఎవరు ఏవిధంగా విమర్శించినా 'కళాసాగర్'కు సంఘంలోవున్న మహోన్నతమైన గౌరవం ఎప్పటికీ అలాగే వుంటుంది.

సాధారణంగా అవార్డు ఫంక్షన్లకు హాజరుకానివారి ఇళ్ళకు అవార్డులను పంపిస్తుంటారు ఇతర సమాజాలవారు. కాని, అలా రానివారికి అవార్డులు పంపకుండా 'కళాసాగర్' తన గౌరవాన్ని నిలుపుకోవడం ఎంతైనా హర్షణీయం!

బాలకృష్ణకు బ్రేక్ డ్యాన్స్ శిక్షణ!

ఆ రోజుల్లో కీ॥ శే॥ బి. ఎన్. రెడ్డిగారి లాంటి దిగ్దర్శకులు పకడ్బందీ అయిన స్క్రిప్టు తయారైతేగాని షూటింగ్‌కు ఉపక్రమించేవారుకాదు. స్క్రిప్టు కు ప్రాధాన్యత ఇచ్చే అటువంటి నిర్మాత ఒకరున్నారని ఎస్. గోపాలరెడ్డి నిరూపించారు. ఆయన బాలకృష్ణ, విజయశాంతి జంటతో సినిమా స్కోప్‌లో తీసే తన 10 వ చిత్రానికి రసవత్తరమైన స్క్రిప్టు సిద్ధమయ్యే వరకు ఆగారు. మైసూరు, బెంగుళూరు పరిసరాలలో ఆగస్టు 7 నుండి 18 వరకు జరిపిన షెడ్యూలులో మూడుపాటలు చిత్రీకరించారు. ఆయన ఇదివరకటి చిత్రాలకన్నా ఈ చిత్రం అత్యధిక వ్యయంతో తయారవుతోంది. ఇందులో ఒక బ్రేక్‌డాన్స్ పాట కోసం హీరో బాలకృష్ణ ఏడు రోజులపాటు టీచర్‌తో ప్రాక్టీస్ చేశారంటే ఈ సినిమాకు ఈ నిర్మాత ఎంతటి శ్రద్ధాసక్తులున్నాయో వెల్లడవుతోంది. గొల్లపూడి మారుతీరావు, జలలేఖ సుధాకర్, వై. విజయ, రాజా కృష్ణమూర్తి అనే కొత్త విలన్‌తో పాటు మరికొందరు నూతన నటీనటులనుకూడా పరిచయం చేస్తున్నారు. మాటలు: గణేష్ పాత్రో. సంగీతం: కె. వి. మహదేవన్. దర్శకత్వం: కోడి రామకృష్ణ.

నాగార్జునతో నెల్లూరీయుని చిత్రం

''వర్షం'' తర్వాత భాగ్యలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ అధినేత, నెల్లూరీయుడు పి. ఎల్. నరసారెడ్డి నిర్మించే చిత్రంలో నాగార్జున హీరో. అక్టోబర్ 10 తేదీన షూటింగ్ ఆరంభమై, 40 రోజులపాటు ఊటీలో ఒకే షెడ్యూల్లో పూర్తి చేసుకుంటుంది. సంగీతం ఇళయరాజా. ఈ చిత్రానికి సుహాసిని భర్త మణిరత్నం కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం శాఖలు నిర్వహిస్తారు.

ఎస్. గోపాల్ రెడ్డి భారీ చిత్రానికి భారీ ఏర్పాట్లు

మరో నెల్లూరీయుని చిత్రం "రుద్రరూపం'' సెప్టెంబర్ లో

మనకున్న ప్రతిభావంతులైన ఛాయాగ్రాహకులలో పి. ఎస్. ప్రకాష్ ఒకరు. ఈయన స్వస్థలం వెంకటగిరి. అనేక చిత్రాలలో తన పనితనాన్ని చూపాడు. డైరెక్టర్‌గాకూడా తన నైపుణ్యాన్ని నిరూపించే ప్రకాష్ సినీ కంబైన్స్ ''రుద్రరూపం'' చిత్రంలో కల్యాణ చక్రవర్తి, కల్పన, చంద్రమోహన్, గొల్లపూడి మారుతీరావు, అనూరాధ, అహల్య, సాక్షి రంగారావు, త్యాగరాజు, రాజనాల రాజేశ్వరి నటించారు. ఈ చిత్రం సెప్టెంబర్‌లో విడుదల అవుతుంది.

అనుమానాస్పద పరిస్థితిలో మోహన్‌బాబు ఇంట్లో పనిచేసేపిల్ల దుర్మరణం

నాయుడుపేట మండలం పుదూరులో నివసించే కుట్టాకుల మునెమ్మ కూతురు కనకరత్నమ్మ (వయస్సు 15) మద్రాసులో సినీనటుడు మోహన్‌బాబు ఇంట్లో

—కొరవ 11 వ పేజీలో

తెలుగువారు పట్టించుకోని సింగీతం

సింగీతం శ్రీనివాసరావు బాగా చదువుకున్నవాడు. సంగీత సాహిత్యాలలో విశేషమైన కృషి చేశాడు. మీదు మిక్కిలి కీ॥శే॥ కె. వి. రెడ్డి శిష్యుడుగా దర్శకత్వశాఖలో విశేషమైన అనుభవాన్ని గడించాడు. తెలుగులో ''మయూరి'' వంటి చిత్రాలను ప్రతిభావంతంగా డైరెక్ట్ చేసి ప్రశంసలు

-కొరవ 11 వ పేజీలో

సెబాష్ అన్పించిన చిరంజీవి

ఇంతవరకు ఏ నటుడూ చేయని ఒక మహత్కార్యాన్ని చిరంజీవిచేసి, అందరి మన్ననలకూ పాత్రుడయ్యాడు. లక్షలు, కోట్లు సంపాదించిన సంతోషంకన్నా అందులో అంతో ఇంతో ఇతరులకు సాయం చేస్తే జన్మసార్థకమవుతుందని ఇతరులకు చూపి, ఆదర్శవంతుడయ్యాడు. నకిలీ మందులవాడి, పత్తి పంట నష్టపోవడంతో ప్రకాశంజిల్లాలో కొందరు రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం సర్వవిదితమే. దేశానికి వెన్నెముకలాంటి రైతాంగానికి ఆపద సంభవిస్తే ఆదుకోవలసిన బాధ్యత కళాకారులమీద వుంది. అందుకే ఆగస్టు 22వ చిరంజీవి తన 33.వ జన్మదినోత్సవ సందర్భాన ఆ జిల్లాకు చెందిన 15 పత్తి రైతుకుటుంబాలవారికి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 1,50,000 రూపాయలు నగదు అందజేశాడు. గొర్రెపాటి వెంకటరత్నమ్మకుమారుడు కుక్రాల సైకిల్ బహూకరించాడు. నెల్లూరు వరంగల్ థియేటర్లలో తన చిత్రాన్ని చూడడానికివచ్చి, తొక్కిసలాటలో అసువులుబాసిన ఇద్దరు అభిమానుల కుటుంబాలకు చిరంజీవితోపాటు విజయబాపినీడు, కె. ఎస్. రామారావులు తలొక ఐదు వేల రూపాయల విరాళం ఇచ్చారు. అలాగే కర్ణాటకలోని ఒకరికి చిరంజీవి స్వయంగా

-కొరవ 11వ పేజీలో

నిర్మల వక్కపొడి


15 ఆగస్ట్ 1988 నుండి మా నిర్మల 10 పైసల వక్కపొడి 3 డజన్లు గాని 25 పైసల వక్కపొడి 3 డజన్లుగాని డీలక్సు గోల్డు కవరు ప్యాకింగ్ 1 కేజి గాని కొన్నవారు (బొంబాయి మాడలు) పెద్ద స్టెయిన్‌లెస్ స్టీల్ గ్లాసు అడిగి తీసుకొనవలసినదిగా కోరుచున్నాము.

నిర్మల నట్ పౌడరు మ్యానుఫాక్చరింగ్ కంపెని

ట్రంకురోడ్డు : : నెల్లూరు-1

ఫోన్స్ : షాపు : 4796 ఆఫీసు : 3795.





ఇల్లు కావలెను

నెల్లూరు, కోవూరు, వెంకటగిరిలలో రు. 75 వేలనుండి 1½ లక్ష రూపాయల విలువలో ఇల్లు కొనదలచినాము. ఇల్లు అమ్మదలచినవారు దాక్యుమెంట్లు మున్సిపల్ పన్నుల రశీదు, ఇ.సి.లలో క్లియర్ టైటిల్ కలిగివుండవలెను. వారు ఇంటి వివరములు, ఇంటి నెంబరు, విస్తీర్ణం, కట్టుబడి (అంతస్తులలో) వీధిపేరు, ఇల్లు కట్టిన సంవత్సరము, అమ్మదలచిన వెల తెలుపుతూ ఈ క్రింది అడ్రసుకి 15 రోజులలోగా జాబు వ్రాయండి.

బాక్స్ నం. 408
జమీన్ రైతు-నెల్లూరు.

నెల్లూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

E. P. 6 of 85

O S. 1481 of 81

సిండికేటు బ్యాంకు -డి.హో.

Vs.

1) యం. సుబ్బానాయుడు వగైరాలు -జె.డి.లు

విక్రి దాఖలాను, షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో 27-9-88 తేదీన పగలు 10 గం॥ నుండి 5 గం॥లోగా బహిరంగ వేలం వేయుదురు. కొనదలచినవారు కొనవచ్చును.

- షెడ్యూలు -

నెల్లూరు వి.డి. యిలాకా యిందుకూరుపేట స.రి.లో చేరిన రేబాల బిట్-3 జగదేవిపేటలో మాగాణి భూములు.

స.నం.	విస్తీర్ణం	బజారు విలువ	అమీన్ విలువ
971.బి	0.48	1720/-	8450/-
973.ఎ	1.65	6600/-	24750/-
978.బి	1.59	6360/-	23850/-
978.సి.1	0.13	520/-	1950/-
974	5.98	23720/-	88950/-

-పి.వి. రమణారెడ్డి
డి హో అడ్వొకేటు

ప్రకటన

నా కక్షిదారుడు చెన్నూరు వాస్తవ్యుడు శ్రీ వృద్ధి, చక్రపాణికి, మదమనూరు వాస్తవ్యుడు స్రవం రామకృష్ణయ్య 24.2.66 తేదిన రిజిష్టరు సెటిల్‌మెంటు ద్వారా మదమనూరు గ్రామములో ప.నం. 289 స. నం. 769.1లో య 1-30 ట్లు భూమిని చెందజేసియున్నాడు. స్రవం రామకృష్ణయ్య 18.6.88 తేదిన రిజిష్టరు వీలునామాద్వారా చక్రపాణికి మదమనూరు గ్రామములో అసెస్మెంటు నం. 82 గల ఇంటిని ఖాళీస్థలమును చెందజేసియున్నారు సదరు వీలునామాద్వారా నా రెండవ కక్షిదారుడైన వృద్ధి పక్షిరాజుకి ప.నం. 168 స.నం. 672F లో య 0.18 ట్లు, ప.నం. 185 స.నం. 672-1 లో య 0.90 ట్లు కుల్లు 1.08ట్లు భూమిని, ఇంటి ఖాళీస్థలమును చెందజేసియున్నారు. వీలునామాద్వారా చెందజేసిన ఆస్తిమీద శ్రీ స్రవం రామకృష్ణయ్య భార్య శ్రీమతి స్రవం సుబ్బమ్మకు జీవిత అనుభవ హక్కు గలదు. స్రవం రామకృష్ణయ్య 29.6.8- తేదిన మరణించినాడు. రామకృష్ణయ్య సెటిల్‌మెంటు ద్వారా, వీలునామాద్వారా నా కక్షిదారులకు సంక్రమించిన ఆస్తులను సదరు రామకృష్ణయ్య భార్య సుబ్బమ్మ పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నది. ఇట్టి పరాధీనము నా కక్షిదారులకు చెల్లనేరదని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుచున్నాను.

ఓ. అబ్బాయిరెడ్డి
అడ్వొకేటు-నెల్లూరు

జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

మున్న వ్వరవాత గ్రామంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఈ సందర్భంగా ఎస్. పి. ఒక సంఘాన్ని నియమించారు. పర్వన లక్ష్మయ్య, అనుసుమిల్లి వెంకట కృష్ణ వగైరాలు అందులో సభ్యులు. ఎస్. పి. గారు శాంతి దూతలు ఎవ్వరయ్యారో?

కోవూరు స్పోర్ట్స్

కోవూరు టి. యస్. సి. జూనియర్ కళాశాల అనుబంధ హైస్కూలు విద్యార్థులు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. బి. వర్మ తనిఖీ సందర్భంలో, 28 తేది నుండి 28 తేది వరకు స్కౌటు ప్రదర్శనలను నిర్వహించారు. స్కౌటు మాస్టర్లు శ్రీ బి. వెంకటసుబ్బయ్య, శ్రీ యం. పి. వివేక్, శ్రీ వి. వీరరాఘవన్ నాయకత్వం వహించారు.

శాంక్షనైన పనులకుకూడా ఎగనామం పెడుతున్నారు

గుడిని మింగేవాడొకడైతే, గుడిలో లింగాన్ని మింగేవాడింకొకడన్నట్టు పనులు శాంక్షను కాసిలేట కాలేదని మొత్తుకుంటుంటే; శాంక్షనైన పనులుకూడా చేపట్టకుండా అల్లాడ కొడుతున్నారింకొందరు. ఇందులో తెలుగుదేశీయులదే పైచెయ్యిగా వున్నట్టుంది.

ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయితీ హరిజన, గిరిజన కాలనీలకు రెండు పాఠశాలలు మంజూరైనా ఏండ్లనా పూర్తిగా గడుస్తున్నా ఇంతవరకూ వాటి పని చేపట్టిన దిక్కులేరట. గిరిజన కాలనీకి కరెంటు, ఖంద్రిగనుండి ఉప్పుగాలువ వరకు మెటల్‌రోడ్డుకూడా శాంక్షనైనా వాటికీ ఇంతదాకా అతీగతీలేదు. అడగబోతే మా ఇష్టంవచ్చినప్పుడు చేస్తాంపో అని ప్రజలను ఛీదరింపజేస్తున్నారట. గిరిజనకాలనీ పిలకాయలు పాసం చెట్లక్రింద చదువులు సాగిస్తున్నారు. స్కూలు మంజూరైకూడా ఇదేఖర్మం అని పిల్లల తల్లిదండ్రులు అడుగుతుంటే సమాధానం చెప్పేవాళ్ళెవరు? మరీ ఇంత అఘాయిత్యమేమిటి?

రాపూరు ఆర్టీసికి నోరొచ్చింది!

కాళ్ళు సరిగాకదంని ఆర్టీసికి నోరు మాత్రం పెద్దదైంది. ఇటీవల రాపూరు డిపో బస్సు పొదలకూరు నుండి కలిచేడు మీదుగా గూడూరు పోతుండగా కలిచేడులో బస్సుకాస్త ఆపమని దాదాపు 15 మంది ప్రయాణీకులు బ్రతిమలాడుకున్నారట. కండక్టరు పద్దసరంతో డ్రైవరు ఆపకుండా పోనిచ్చాడట. అందుకు ప్రయాణీకులేదో సణుక్కుంటుంటే ఇంతలో మరో మూడు బస్సులేవో వచ్చి ఆగాయట. వాళ్ళనుపోర్టు చూసుకొని గాలోలు రాపూరు డిపో బస్సువారు బస్సాపి, దిగివెనక్కువచ్చి "మమ్మల్నెవరు తిట్టింది? మా తడాఖా చూపిస్తాం, మీ అంతుతేలుస్తాంఅని" ధాంధూం అన్నారట. అంతటితో వూరుకోక ఆ పరిసర ప్రాంతంలో ఇండ్లలోవున్న ఆడవారిని పిలకపోయి వాళ్ళంటిట్లారో చెప్పండి, తేకపోతే మా యూనియన్‌వాళ్ళు మీ సంగతి చూస్తారు అని ఎగిరారట.

రాత్రి సర్వీసుల్లో రోడ్లమీద ఆడవారు పడిగాపులు పడివున్నా బస్సు ఆపకుండా పోనిస్తున్నారని అడగబోతే ఇది అంతు అని ప్రయాణీకుల గోడు. ఆర్టీసీ అటువంటి వారిని అదుపులో పెట్టలేదా?

గూడూరులో రన్ ఫర్ హెల్త్

గూడూరు రోటరీయన్స్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు రన్ ఫర్ హెల్త్ జ్యోతి కార్యక్రమాన్ని ఇటీవల స్థానిక డి. ఎస్. ఆర్. కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. మద్రాసు అపోలో హాస్పిటల్ వైద్యబృందం రోగులను ఉచితంగా పరీక్షించారు.

నల్లబ్యాడ్జీల ప్రదర్శన

గూడూరులో గతనెల 28 తేది ఎన్. జి. ఓ. లు, రెవిన్యూ ఉద్యోగులు కలిసి ప్రభుత్వోద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న మొండివైఖరికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు జరిపారు. దీనికి శ్రీ ఎస్. కె. జాషా, శ్రీ జి. విశ్వనాథరావు నాయకత్వం వహించారు.

ఆత్మకూరు తపాలాకు మంచిబుద్ధి పుట్టింది

ఆత్మకూరు లక్ష్మణరావుపల్లెలో అంటే పోలీసుస్టేషన్, మునసిఫ్ మేజిస్ట్రేటుకోర్టు, రిజిష్టరు ఆఫీసు, మండల రెవిన్యూ ఆఫీసుల మధ్యగల షుమారు వంద అంకణాల స్థలంలో హెడ్ పోస్టాఫీసు నిర్మాణం జరగబోతున్నది. దిక్కూదివాణం లేకుండా పౌరుల మలమూత్ర విసర్జనాలకు ఆలవాలంగా పడివుండిన ఈ జాగాను తపాలాశాఖ 88 వేల 198 రూపాయలకు ఈమధ్యనే కొన్నది. స్వర్గీయ గుండాం రమణారెడ్డిగారు ఆత్మకూరు పంచాయితీ ప్రెసిడెంటుగావుండినకాలంలో ఈస్థలంలో మహబూబ్‌ఖాన్ పార్కు కట్టించినారు. తర్వాత పార్కుగిర్కూ అంతరించిపోయి పబ్లిక్ పాయిఖానాగా రూపుదాల్చి వుండింది.

ఈ జాగాలో పోస్టాఫీసు కట్టించాలని పన్నెండేళ్ళక్రితమే, అంటే 1976 లోనే ఒక ప్రతిపాదన చేశారు. అయితేదీన్నెవరూ మళ్ళీ పట్టించుకోలేదు. పోస్టాఫీసు మాత్రం నెలకు 1500 బాడుగతో బాడుగింటిలో నడుస్తున్నది.

ఇంతకాలానికి ఇప్పుడు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నరసింహులుగారు 1976 నాటి ప్రపోజల్‌ను వెతికి వెలికితీసి, దుమ్ముదులిపి, లెక్కలు గిక్కలుకట్టి, సొంతభవనంవుంటే తపాలాశాఖకు ఎంత ఆదా అవుతుందో లెక్కవేసి, పైఅధికార్ల దృష్టికితెచ్చి ఈ స్థలాన్ని కొనడంజరిగింది. ఇంక బిల్డింగుపని చకచకా జరిగేటట్టుంది. తపాలా శాఖకు ఇంతకాలానికి మంచిబుద్ధి పుట్టింది.

స్వాతంత్ర్యోత్సవాలు మరికొన్ని

కేంద్రప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆధ్వర్యంలో దామరమడుగు హైస్కూలులో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. రేబాల, పాటూరు, పెనుబల్లి నుండికూడా విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదానసభను శ్రీ పాలిచర్ల వెంకురెడ్డి అధ్యక్షించారు. హెడ్‌మాస్టరు శ్రీ రమణారెడ్డి, డివిజనల్ పి. ఆర్. ఓ. శ్రీ రామమూర్తి, శ్రీ వహాబ్‌ఖాన్, మండల విద్యాధికారి ప్రసంగించారు. మండలాభివృద్ధి అధికారి శ్రీ గోపాలరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు బహుమతులిచ్చారు.

పెదపుత్తేడు : వయోజన విద్యార్థులకు పదుగుపండెం నిర్వహించారు. సాయంత్రం కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగులో జరిగిన సభలో సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీ వెంకురెడ్డి బహుమతిప్రదానం చేశారు; వయోజనవిద్య సూపర్‌వైజర్ శ్రీ మాల్యాద్రి స్వాగత వందనాలు చెప్పారు.

చెన్నూరు : మండలస్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి, పాల్గొన్న ఎనిమిది జట్లలో బగడ రిజిష్టను మొదటి బహుమతి, చెన్నూరు టీమ్ రెండవ బహుమతి లభించాయి. సాయంకాలం చిన్నసభకు వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టరు శ్రీ వై. వెంకటరెడ్డి ముఖ్య అతిథ్యం వహించి, బహుమతులిచ్చారు, సర్పంచ్ శ్రీ ప్రసాదరెడ్డి, అయ్యవారు శ్రీ అంకిరెడ్డి, శ్రీ మాల్యాద్రి, సీతారామరాజు యువజన సేవాసంఘం కార్యదర్శి రవికుమార్ తదితరులుమాట్లాడారు.

అల్లూరు : వయోజనవిద్య నేర్చుకునే మహిళలకు మండల స్థాయిలో ముగ్గుల పోటీలు, పురుషులకు సైకిల్ రేసులు నిర్వహించారు. సాయంత్రం జూనియర్ కాలేజి ఆవరణలో జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ మస్తానరెడ్డి, స్థానిక ప్రముఖుడు శ్రీ రాఘవరెడ్డి, శ్రీ రమణప్రసాద్, వయోజనవిద్య సూపర్‌వైజర్ శ్రీ సుబ్బారావు మాట్లాడారు.

సింగంపేట : సింగంపేట స్వాతంత్ర్య దిన సభలో సర్పంచ్ శ్రీ చంద్రారెడ్డి, శ్రీ రామమూర్తి, శ్రీ రమణప్రసాద్ ప్రసంగించారు.

సింహపురి

(4వ పేజీ కొరవ)

మత సామరస్యతత్వస్ఫూర్తి ఈరొట్టెలపండుగ ప్రశంసనీయమైనప్పటికీ; నెల్లూరునగరం అంత వేలాదిగా ఒక్కసారిగా భరించలేని బుల్లిపట్టణం కావడంతో నెల్లూరు పౌరులు నరకం చవిచూచారు. వందలు, వేలుగా వచ్చిపడుతున్న జనాన్ని దర్గా మిట్టకు తోలడానికి టౌన్‌బస్సులు, ఆర్. టి. సి. బస్సులు ఆరోజంతా కాలుగాలిన పిల్లులవలె తిరిగాయి. వారికి దినిజంగా పండుగరోజే. పోలీసులు, ఆర్ టి ఓ లు కాదుకదా, సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎదుట నిలబడినా లెక్కచేయనంత స్పీడుతో, బస్తాలో బియ్యం కూరినట్లు జనాన్ని కుక్కి ఆఘమేఘాలమీద నరకలోకపు జాగిలాలను స్ఫురింపచేస్తూ పరుగులుదీశాయి. రాముల వారి పట్టాభిషేకంరోజు అయోధ్యా నగర వీధుల్లాగా నెల్లూరురోడ్లు జనంతో క్రిక్కిరిసి పోయాయి.

సాయంత్రంవరకు బాగానేవుండింది. 5 గంటలప్రాంతంలో ఆర్ టి సి బస్టాండు దగ్గర ఒకబస్సు కారు ఢీకొన్నాయట. అంతే ఎక్కడిట్రాఫిక్ అక్కడ బంద్ అయిపోయింది. ఈలోగా వాన. పసిబిడ్డల్ని చంకనేసుకొని వచ్చిన స్త్రీలు, పిల్లలు, ముసలి ముతకా పడినపాట్లు వర్ణనాతీతం. గంటలు గడిచేకొద్దీ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమైపోయింది. నిల్చిపోయిన బస్సులు, కార్లసందులో దూరిపోవడానికి ప్రయత్నించిన జనానికి దారిదొరకక, వెనక్కు మరలలేక ఇరుకిరుకుదారులలో ఇరుక్కొనిపోయారు. కదలడానికి వీలులేని పరిస్థితి. నడిరోడ్లోనే, ఆరుబయలు ప్రదేశంలోనే జనం ఊపిరాడక అల్లాడిపోయారు. బస్సుల్లో చిక్కుకున్న ప్రయాణీకులగోడు అంతింతకాదు. రాత్రి 8 గంటలవరకు నరకయాతన చవిచూడవలసి వచ్చింది.

ట్రాఫిక్ బ్లాక్ అయినతర్వాత పోలీసు చేయగలిగినదంతా చేసింది కాని, అసలా పరిస్థితి ఏర్పడకుండదానికి చేయదగినంత చేయలేదేమో నన్పించింది. ఇంత జనం వచ్చిపడతారని తెలిసినప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ వంటివి ముందుగానే ప్లాన్ చేసుకుని వుండవచ్చుగదా!

ఈసారి రొట్టెలపండుగలో ఒక చావు కూడా; బి. విశ్వనాథం అనే ప్రకాశం జిల్లా యువకుడు రొట్టెలు వదలడానికి చెరువు లోతట్టుకు వెళ్ళాడట. కాలుజారి పడిపోయి, జలసమాధి అయిపోయాడు పాపం!

సర్వే ఉద్యోగుల సంఘం

నెల్లూరుజిల్లా సర్వే ఉద్యోగుల సంఘానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ ఎం. శ్రీధర్, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. నారాయణ, కార్యదర్శిగా శ్రీ సి. సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ షేక్ బాషా మొహిద్దీన్, కోశాధికారిగా శ్రీ ఎం. రమణయ్య ఎంపికైనారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సూర్యప్రకాశరావు ఈ ఎన్నికలు నిర్వహించారు.

దేశంకోసం సైన్సు

సైన్సుపట్ల ప్రజలలో ఆసక్తి కల్గించి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకునే చైతన్యం తీసుకొనిరావడానికి నిశ్శబ్దంగా కృషి చేస్తున్న సంస్థ-జన విజ్ఞానవేదిక. డాక్టర్ టి. విజయకుమార్‌గారు తనవ్యంత ప్రాక్టీసుకంటే ఈ వేదికద్వారా సైన్సు ప్రచారానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లుంది.

వేదిక తరఫున 15 తేది టౌన్‌హాల్ రీడింగ్‌రూంలో దేశంకోసం సైన్సు అనే చిన్నసభ ఏర్పాటు చేశారు. మనదేశంలో వున్న టెక్నాలజీలను మనం ఎట్లా నిర్లక్ష్యం చేస్తున్నామో సోదాహరణంగా వివరించారు డాక్టర్ విజయకుమార్. సభను శ్రీ డి. రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. తీరగాయల తయారీకికూడా విదేశీ టెక్నాలజీ దిగుమతి చేసుకుంటున్న తీరును ఆయన అపహాస్యం చేశారు. శ్రీ వై. శ్రీనివాసరావుకూడా ప్రసంగించారు.

కావలి వార్తలు

(5వ పేజీ కొరవ)

నేత్ర వైద్యశిబిరం నిర్వహించింది. విజయవాడ రైల్వే హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ ఘోష్ శిబిరాన్ని ప్రారంభించారు. 800 మంది రోగులను పరీక్షించి, 120 మందికి ఆపరేషన్లు చేశారు. గుంటూరు జనరల్ హాస్పిటల్ ప్రొఫెసర్ సి. మాధవరాయి, డాక్టర్ వి.వి.ఎల్. నరసింహారావు ఆపరేషన్లు చేశారు.

కావలి జవహర్‌భారతీయునికి డాక్టరేట్

కావలి జవహర్‌భారతి కళాశాల హిస్టరీ లెక్చరర్ శ్రీ దేవిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి (88) "బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు-చిత్తూరు పాళెగాళ్ళ అధ్యయనము 1801-1806" అనే అంశంపై సమర్పించిన పరిశోధనా పత్రానికి శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పి. హెచ్. డి. పట్టా ప్రదానం చేసింది.

సందోహం

కృష్ణాష్టమి

8 తేది శనివారం కృష్ణాష్టమి

ముహూర్తములు

4 తేది ఆదివారం పగలు 11-16 గంటలకు వృశ్చిక లగ్నమున ఉపనయన, వివాహ, వ్యాపార ప్రారంభమునకు.

ఆ రాత్రి 9-46 గంటలకు మేష లగ్నము, 11-11 గంటలకు వృషభ లగ్నము వివాహ, గృహప్రవేశమునకు సుముహూర్త లగ్నములు.

వర్షయోగము

పుబ్బకార్తె 3 పాదమున 6, 7, 8 తేదులలో మన ప్రాంతమునకు వర్షయోగము కలదు.

సెప్టెంబరు తిథులు

3 శని	అష్టమి	రా. 1-40 గం. వ.	
4 ఆది	నవమి	రా. 1-03 గం. వ.	
5 సోమ	దశమి	రా. 1-14 గం. వ.	
6 మంగళ	ఏకాదశి	రా. 1-45 గం. వ.	
7 బుధ	ద్వాదశి	రా. 2-54 గం. వ.	
8 గురు	త్రయోదశి	రా. 4-29 గం. వ.	
9 శుక్ర	చతుర్దశి	పూర్తిగ	

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

'మూగమనసులు'కి మక్కీకి మక్కీ- జానకిరాముడు

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో తయారైన "జానకిరాముడు" చిత్రం చూస్తుంటే, పాతరోజుల్లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు రూపొందించిన "మూగమనసులు" చిత్రం జ్ఞప్తికొస్తూ వుంటుంది. "జానకిరాముడు" చిత్రంలోని రంగ, లక్ష్మి, సత్యవతి పాత్రలు, "మూగమనసులు" చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున పోషించిన పాత్రలకు జెరాక్సు కాపీలుగా నిలుస్తాయి.

"మూగమనసులు"- చిత్రంలాగే "జానకిరాముడు". చిత్రంగూడా రెండు జన్మల కథతో కూడుకున్నది. ఈ కథను కథారచయిత, విజయేంద్రప్రసాద్‌లు రాశాడు అనటంకంటె 'మూగమనసులు' చిత్రకథను అనుసరించారని చెప్పటం సమంచితంగా వుంటుంది. కథలో పెద్ద చేసిన మార్పులేమంటే ఈనాటి తెలుగు సినిమా పోకడను కొంత జతచేర్చడమే.

ముందుగా గతజన్మకథ కొంత తెల్సుకో వలసివుంది గతజన్మలో రంగ(నాగార్జున) లక్ష్మి (విజయశాంతి) గాఢంగా ప్రేమించుకుంటారు. రంగ పేదవాడు. లక్ష్మి శ్రీమంతురాలు. ఇద్దరూగాఢంగా ప్రేమించుకుంటారు. పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ఇంతలో విలన్లు ప్రవేశిస్తారు. మోహన్‌బాబు లక్ష్మిని వివాహం చేసుకోవాలంటాడు. సత్యవతి (జీవిత) రంగాను వివాహం చేసుకోవాలంటుంది. కాని విలన్ల అసూయా ద్వేషాలకు రంగా, లక్ష్మి బలైపోతారు. సత్యవతి వేరొకరిని (బ్రహ్మానందం) వివాహమాడుతుంది. వివాహమాడిన మరు నిమిషంలో సత్యవతి భర్త చనిపోవటంతో ఆమె విధవగా మిగిలిపోతుంది.

ఇక ఈ జన్మ కథలోకొస్తే, గాఢంగా ప్రేమించుకున్న రంగ, లక్ష్మి పెళ్ళి కోరిక తీరకపోవటంతో, రంగా రాంబాబుగా (నాగార్జున) ఒక భాగ్యవంతుని (సత్యనారాయణ) ఇంట పుట్టాడు. లక్ష్మి ఒక పేద ఇంట జానకి పేరున పుట్టుంది. ఇద్దరూ ప్రేమించుకుంటారు. పేదపిల్లను రాంబాబు పెళ్ళిచేసుకోవటం తండ్రికి ఇష్టంలేదు. తండ్రిని ఎదిరించి జానకిని పెళ్ళాడేందుకు జానకిని తీసుకొని రాంబాబు మోటర్‌సైకిల్ మీద బయలుదేరుతాడు. మోటార్‌సైకిల్ ప్రమాదవశాత్తు ఒక నదిలో పడిపోతుంది. రాంబాబు, జానకిలు నీటిలో కొట్టుకపోయి ఒక కొండప్రక్కన గుహను చేరుతారు. ఆ గుహను చూడగానే వారికి గతజన్మ జ్ఞప్తికొస్తుంది. గతజన్మలో వారి ప్రేమ కలాపాలంతా ఆ గుహలో జరిగాయని మనం వూహించుకోవాలి.

చివరన రాంబాబు, జానకి వివాహం చేసుకోవటంతో గతజన్మలో విషాదాంతంగా ముగిసిన ప్రేమకథ ఈ జన్మలో సుఖాంతమవుతుంది. అదేవిధంగా గతజన్మలో విధవరాలుగా మిగిలిపోయిన సత్యవతికి మరుజన్మ కల్పించి ఆమెకూ వివాహం జరిపించి ఆమెను సంతోషపెట్టారు.

కథ చాలా మెలికలు తిరుగుతుంది. అక్కడక్కడా శాస్త్ర అర్థంకాని ధోరణిలో సాగుతుంది.

చిత్రంలోని సన్నివేశాలు చాలావరకు నీరసంగా వున్నాయి. గతజన్మలో లక్ష్మి పాటలపోటీ పాడుతున్నప్పుడు విలన్లు ఆమెపై బాంబులు వెయ్యటాలు వగైరా సన్నివేశాలు చచ్చుగావున్నాయి. విలన్ల ఇతర వ్యవహారాలుగూడా సాదాగా వున్నాయి.

ఇక ఫైటింగులు, డ్యూయట్ డాన్సులు లేకపోతే హీరో ప్రతిష్ఠకు భంగకరంకాబట్టి వీటినీ చొప్పించారు. పాటలసంఖ్య ఎక్కువగా వుంది. పాటలు ఎక్కువ కావటంతో హీరో హీరోయిన్ ఒందులు ఎక్కువయ్యాయి. ఇవి ఎక్కువ రావటంతో విసుగూ ఎక్కువైంది.

గతజన్మలో లక్ష్మి పాటంపోటీల్లో పాట పాడుతున్నప్పుడు విలన్లు విసిరిన బాంబుల తాకిడికి లక్ష్మి గొంతు మూగపోతుంది. ఆ మూగబోయిన గొంతులో జీవం పోయడానికి రంగా చేసిన ప్రయత్నాలు తమాషాగా వున్నాయి.

నాగార్జున, విజయశాంతి, జీవిత ముఖ్యమైన వారిపాత్రలను చక్కగాపోషించారు. వీరితమనటనవల్ల, మహాదేవన్ సంగీతంలోని మాధుర్యంవల్ల చిత్రం చూడాలనిపిస్తుంది. మోహన్‌బాబు అతిగా అనిపించాడు. సత్యనారాయణ, జగ్గయ్య, వేల, బ్రహ్మానందం వగైరాలు వారికిచ్చిన చిన్న పాత్రల్లో బాగానటించారు.

సత్యానంద్ మాటలు కొన్నిచోట్ల బాగున్నాయి. ఆత్రేయ, వేటూరి, సీతారామశాస్త్రి పాటలుకూడా బాగున్నాయి.

కళాసాగర్

(9వ పేజీ తరువాయి)

అందుకున్నారు. కర్నాటక టాప్ హీరో రాజ్‌కుమార్, సుప్రసిద్ధ తమిళ హీరో కమలహాసన్ సొంత చిత్రాలను డైరెక్ట్ చేస్తున్నారు. అయినా, రామోజీరావు వంటి ఏ ఇద్దరో ముగ్గురో నిర్మాతలు తప్ప ఇతరులు ఈయన్ని పట్టించుకోవడంలేదు. అయినా సింగీతం ఏమాత్రం బాధపడే వ్యక్తికాదు. నిండుకుండ. నిగర్వి. నిస్వార్థపరుడు. నిరాడంబర జీవి. "పుష్పక విమానం" చిత్రంద్వారా యావద్భారత ఖ్యాతి నార్జించినా పొంగిపోలేదు. తెలుగువాడు అవకాశాలివ్వనందుకు క్రుంగిపోనూ లేదు. అదేం విచిత్రమో ఈయనతోపాటు ఇతర నెల్లూరీయులు ఆమంచర్ల శేషగిరిరావు, కె. ఎస్. ఆర్. దాస్ లాంటి అనుభవజ్ఞులైన దర్శకులను కన్నడ నిర్మాతలు ఉపయోగించుకున్నంతగా తెలుగు నిర్మాతలు ఉపయోగించుకోవడంలేదు. మన నిర్మాతలలో కొందరు తమిళ డైరెక్టర్లను బుక్ చేసుకుంటున్నారు!

చిరంజీవి

(9వ పేజీ తరువాయి)

రెండున్నరవేలు ఇచ్చారు.

అదేరోజు చిరంజీవి తన మిత్రుల కోసం నటించిన "యముడికి మొగుడు" శత దినోత్సవం మున్నెన్నడూ కనీవినీ ఎరుగనిరీతిలో మద్రాసు మెరీనా బీచ్‌లో జరిగినప్పుడు మన రాష్ట్రంలోని పలుప్రాంతాలనుంచి ఎందరోఅభిమానులు విచ్చేశారు.

బాధితులను ఆదుకున్న మనసున్న నటుడు చిరంజీవి బహుధా ప్రశంసనీయుడు.

పనిపిల్ల దుర్మరణం

(9వ పేజీ తరువాయి)

పనిచేస్తుండేది. ఆగస్టు 21 ఆదివారం ఉదయం నాయుడుపేట మునిరత్నంనగర్ సమీపాన పుదూరు-మద్రాసు గ్రాండ్ ట్రంకురోడ్డు ప్రక్కన రత్నమ్మ మృతదేహం అనుమానాస్పద స్థితిలోపడుంది. ఆమె మెడకు తాడులాంటిది ఏదోబిగించి హతమార్చినట్లు గుర్తుగా మెడపై నల్లని పట్టీలాగా చారలు కనుపించాయి. మృతదేహం వున్నచోట కారుటైరు తిరిగినట్లు ఇసుకలో గుర్తులు వుండడంతో హంతకులెవరో ఆమెశవాన్నికారులోతెచ్చి అక్కడ పడేసివెళ్ళినట్లు అనుమానం కల్గించేరీతిలో వుంది.

గత మూడేళ్ళుగా మద్రాసులో పాచిపని చేస్తూన్న రత్నమ్మ ఇంతలోనే ఎందుకు నూరేళ్ళు నిండాయో ఎవరికీ బోధపడడంలేదు. సూళ్ళూరుపేట ఇన్‌చార్జి సి. ఐ. డి. రమణరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దోషులెవరో త్వరలో తేల్చగలరేమో చూడాలి. ఈకేసు ఎటుపోయి ఎటు తిరుగుతుందో!

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రూ. 50-00
ఆరు నెలలకు	,, 26-00

విడిప్రతి ఒక్కరూపాయి

In the court of the Prl. District Judge Cuddapah

OP No 337/88

Allapu Reddy Venkata Narasimha Reddy -petitioner

Vs.

Nill -Respondents

పై నెంబరులో పిటిషనరు మైనర్లకు ఆస్తికి గార్డియన్‌గా అపాయింట్ చేసుకొనవలెనని కోర్టులో పిటిషను దాఖలు చేసుకొని యున్నారు. వాయిదా 30-9-88 తేదిన వున్నది. ఎవరికైన ఆక్షేపణలు వున్న ఎడల 30-9-88న పగలు 10-30 గంటలకు హాజరై కోర్టులో చెప్పకోవచ్చును. లేనిచో ఎక్స్‌పార్టీగా చేసి తీర్మానించబడును.

Schedule

1) Gratuity fund due to late A. Mohan Sankar Reddy Sub.Asst. Agriculture office. Cuddapah.

Amount Due	36,000/-
Shares	24,000/-

2) Family Pension in respet of late A. Mohan Sankar Reddy sub. Asst. Agriculture Office Cuddapah

Amount due	-915/- Per Month
Shares	915/-

B. Rama Reddy
Advocate for Petitioner

నెల్లూరు 4వ అ॥ ము॥ కోర్టులో

O. S. No. 351 of 1988

ఇండియన్ బ్యాంకు -వాది

ఎదిరి

వై. గిరిజాకుమారి W/o. పోలయ్య -ప్రతివాది

108/14, సంజయ్‌గాంధీ నగరు పొదలకూరు రోడ్డు, నెల్లూరు

వాదికి రావలసిన బాకీ రు. 2880-10 రాబట్టుటకు మీపై వేసిన దావా నోటీసు నిమిత్తము 16-9-88న వాయిదా కావున మీరుగాని, మీవకీలుద్వారాగాని 16-9-88 ఉదయం 10-30 గం॥కు పై కోర్టులో హాజరయి ఆక్షేపణలను తెలుపుకోవలసి వదిగానున్నూ లేనిపక్షములో సదరు కేసు మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-యస్. వెంకటసుబ్బారెడ్డి
వాది వకీలు

కావలి డి॥ము॥ కోర్టులో

E. P. No. 7/86

O. S. No. 444/80

ఆంధ్రా బ్యాంకు, కావలి
Rep by Its Manager -DHs

Vs.

దావా మాల్యాద్రి వగైరాలు -JDs

ఈ క్రింది స్థిరాస్తిని పై కోర్టులో 26-9-88 తేది ఉదయం 10-30 గం॥ బహిరంగ వేలం వేయబడును. నెల్లూరు డి॥ కావలి తాలూకా, వింజమూరు సబ్ డి॥ లో చేరిన పెద్దకొండూరు గ్రామంలో 1వ జె.డి.ఆర్ చాలూకు స్థిరాస్తి వివరం :

సర్వే నం. 215/8 865/3, 875, 820/2, 918/3 లోని ఎ 9-00 పూర్తి విస్తీర్ణం

వేలం వాయిదా 26-9-88

వాది విలువ రు. 8000/-
అమీనా విలువ రు. 18000/-

ఎస్. వి. సుబ్బారెడ్డి
అడ్వొకేటు, కావలి

హెచ్చరిక

నెల్లూరుటవున్ ముత్యాలపేట కాపురస్తుడు తుమ్మల రామప్రసాదురెడ్డి యావన్మందికి తెలియచేయడమేమనగా నెల్లూరు నుండి పొదలకూరు రోడ్డునపోవు 6వ కిలోమీటరు దగ్గరవున్న కంకర మిల్లు దగ్గర ఆనుకొనియున్న అను ప్రదేశములో మాకు యిండ్లస్థలము లేఅవుట్ వేసి రోడ్లు వేసియున్నాము. ఆ లేఅవుట్ విభాగము కోసరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో దావా (os No.673/88) లో యింజక్షన్ ఆర్డరుకూడ వున్నది. యీ పరిస్థితిలో మా యింటి పేరువారు, తుమ్మల శేషురెడ్డి, తుమ్మల హరిశ్చంద్రారెడ్డి, మట్టిగ వెంకటరామిరెడ్డి సంయుక్త, దేవిరెడ్డి వింధ్యావళమ్మ, సాయిన వెంకటకుటుంబ నాగభూషణరావు, నిర్మల రెస్టారెంట్ యజమాని పిట్టు అయ్యలురెడ్డి, యిల్లు స్థలముల బ్రోకర్ వంకి రాధయ్య మరికొంత మంది మా ప్లాటులు అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని మాకు తెలిసింది. అట్లు పై వారు విక్రయించిన విక్రయము చెల్లదు. మేము తీసికొనబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే బాధ్యులు అగుదురు.

తుమ్మల రామప్రసాదు రెడ్డి

స్థలం అమ్మబడును

నెల్లూరు టవున్, నిప్పో ఫ్యాక్టరీ ఎదురుగా పై ఫ్యాక్టరీ వారి దారి వుండే ప్లాటుకు దూర్పున 66½ అంకణముల ఖాళీస్థలం ఇండ్ల ప్లాటు అమ్మబడును. కొనదలచిన వారు ఫోన్‌నెం. 6221 ద్వారాగాని, క్రింది అడ్రసు వారి నుండే గాని తెలుసుకొనవచ్చును.

ఆర్, రాఘవరెడ్డి
టీచర్స్‌కాలనీ, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, నెల్లూరు
(A.P.S.S.D.C. Ltd.,) Ph. 6024


APSSDC

వరి IET-1444 (రాశి)

ఏప్రెల్, మే మాసములలో పై కార్పొరేషనులో గాని, వ్యవసాయ గిడ్డంగి లేక వ్యవసాయ వరి పరిశోధనాస్థానము నుండిగాని విత్తనము తీసుకొని, పైరు నాటి ప్రస్తుతము పైరు కోతకువచ్చిన రైతులు తేదీ తెలియించి, పై కార్పొరేషను ఆఫీసులో తెలియపరచినచో వారు పైరు తనిఖీచేసి, గిట్టుబాటుధర చెల్లించి విత్తనమునకై కొనుగోలు చేయుదురు.

రీజనల్ మేనేజరు

ENFIELD TV
Once you've seen it, nothing else would do.
Colour & Black & White



AUTHORISED DEALER
Reddy & Reddy
NELLORE Ph. 5666

రూ 5 లకే క్యాసెట్

మీకు కావలసిన తెలుగు, ఇంగ్లీషు, హిందీ సినిమాల వీడియో క్యాసెట్సు రూ 5 లకే అద్దెకు లభించును. హోం డెలివరి సౌకర్యముకూడా కలదు. వివాహాది శుభ కార్యములకు వీడియో కవరేజ్ చేయబడును

ఫోన్ : 7405

పినాకినీ సూపర్‌మార్కెట్
నెల్లూరు.

OUR BEST COMPLIMENTS TO

DR. PRATHAP C REDDY
CHAIRMAN

SRI ANIL KAMINENI
MANAGING DIRECTOR

ON THE EVE OF OPENING OF THEIR

APOLLO HOSPITALS
HYDERABAD

BY HON'BLE SRI R. VENKATARAMAN
PRESIDENT OF INDIA

MOTHER MEERA HOSPITALS
NELLORE-524 003

•• ఉత్తరక్రియలు



మా తమ్ముడు

చేవూరు కృష్ణారెడ్డి

గంగవట్టం

28-8-88 వేది ఆదివారం స్వర్గస్తులైనారు.

వారి కర్మక్రతువులు

7-9-88 వేది బుధవారం యల్లాయపాళెంలో

మా స్వగృహమున జరుగును. కావున

బంధుమిత్రులు వెలియగోరుతాము.

-చేవూరు సుబ్బరామిరెడ్డి

యల్లాయపాళెం.

భార్య : చేవూరు సరస్వతమ్మ.

కుమార్తెలు-అల్లుళ్ళు : వారదాల పార్వతి - రమేష్‌రెడ్డి.

టి. కామాక్షి - మహేష్‌రెడ్డి.

Printed & Published by M. Rajendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001